

# కబీర్ జ్ఞానదీపికలు

- గాయత్రి

### తొలి పలుకు

భారతీయ తాత్త్విక చరిత్రలో, ఆసక్తికలిగించే వ్యక్తిత్త్వాలలో, కబీరు ఒకరు. శరీరాడంబరాలను తృణీకరించినప్పటికీ, ఆయన సన్యాసి కాదు, గృహస్థుడే. గృహస్థ జీవన ప్రాశస్త్యాన్ని, అది ప్రేమ, ముక్తికి అందిచే అవకాశాలనీ, పరమోత్కృష్టమైన సత్యాన్ని పొందాలనే మానవ తృష్ణ తీరే రంగస్థలంగా తన గీతాలలో అభివర్ణించాడు. తన జీవితపు తొలినాళ్ళలోనే హిందూ సాధువైన రామనందులకు శిష్యుడైనారు. ఆధ్యాత్మిక సాధనలో అత్యున్నత శిఖరాలు అధిష్ఠించి, ఆ సాధనా క్రమంలో తను పొందిన అనుభూతులను తన మాతృ భాష హిందీలో గీతాగానాలాలపించేవారు. అలా పాడుకొన్న ఎన్నో గీతాలను భారతీయ ఆధ్యాత్మికలోకం ప్రోది చేసుకొని హృదయాలలో దాచుకొన్నది. అటువంటి గీతాలలో ఒక 100 గీతాలను విశ్వకవీంద్రులైన రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ఎన్నుకొని, ఆంగ్ల భాషలోని అనువాదం చేశారు. రవీంద్రులపై ఈ గీతాల ప్రభావమెంతగా ఉన్నదో ఈ అనువాదాన్ని చదివితే అర్థమౌతుంది. ఆయన గీతాంజలి గీతాలకు ఒక విధంగా కబీరు తత్త్వచింతనే ప్రేరణయేమో అనిపిస్తుంది. ఈ ఆంగ్ల అనువాదాన్ని ఆధారం చేసుకొని, ప్రస్తుత అనువాదం తెనుగులో చేయబడ్డది.

కబీరు గీతాలు భక్తి భావకుసుమాలే కాదు, అధ్యాత్మిక భావనా శక్తి తరంగాలు కూడా. సర్వవ్యాపకుడైన పరమాత్మకు పరిమిత దృక్పథంతో అవధులనేర్పరచడం అంగీకారం కాదాయనకు. పరిమితుడైన మానవుడు అపరిమితుడైన పరమాత్మను దర్శించే క్రమంలో ఏర్పడే అవరోధాలను ఎలా అధిగమించాలో ప్రకటించారు. అనేక యోగ సాధనా రహస్యాలనుకూడా సరళీకరించి గీతాలుగా మలచాడు. భగవదారాధనంలో తాను ప్రేయసిగా, సతిగా, దాసునిగా, ఫకీరుగా, పశువుగా, పక్షిగా, నదిగా అనేక రూపాలుగా మారిపోయి, పరంధాముణ్ణి ప్రియునిగా, ప్రభువుగా సేవిస్తారు. తను మాత్రమే తరించాలనికాదు, తన అనుభవాలను తోటి మానవులతో పంచుకొంటూ, ఉత్తేజపరుస్తూ గీతా ప్రస్థానం చేశారు. ఎంత చిన్ని చిన్ని సున్నితమైన భావనలో, ఎంత మధురమైన అనుభూతులో ఆయన పాటల పూదోటలో పరిమళించాయి. పరమాత్మపై ఊహాగానాలు అవసరంలేదు, ప్రయత్నిస్తే సత్యానుభూతి అంతరంగంలోనే సాధ్యమౌతుందంటారు. సాధనామార్గంలో గురువు పాత్రపై అపారమైన నమ్మకముందాయనకు. సద్గురువుల ఉపేక్షను సహింపడాయన. తన గురువులైన రామానందులపై ఎన్ని మార్లో కృతజ్ఞతాపూర్వక భక్తిని చాటుకొన్నారు.

సద్గురువులు శ్రీ శృంగేరి శ్రీ శారదాపీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి పాదపద్మాలు సేవించుకొన్న తరువాత ప్రచోదనమొందిన మనస్సుతో గురు అనుగ్రహానుపాత్రంగా చేసిన తొలి కవితానువాద సంకల్పమిది. గురుదైవానికి కృతిపురస్కరంగా నమస్సుమాంజలులర్పిస్తున్నా. పడుతూ, లేస్తూన్న తరంగాల్లాంటి జీవితంలో ఇది ఒక ఆధారం. ఇది మరిన్ని ఆరాధనా కుసుమాలను వికసింపచేస్తే, జీవితం ధన్యమైనట్లే.

నను గన్నతల్లి, నా అభ్యుదయమే తన జీవిత సర్వస్వంగా అనుదినం ఆకాంక్షించే, మా యమ్మ సీతామహాలక్ష్మికి ఈ కవనం అంకితం చేస్తున్నా.

ఈ అనువాదాన్ని తమ "కౌముది" ప్రముఖ అంతర్జాల తెలుసు మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురించేందుకు అంగీకరించిన మిత్రులు శ్రీ కిరణ్ ప్రభ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలావిష్కరిస్తూ,

'గాయత్రి'

(గత సంచిక నుంచి కొనసాగింపు)

## XXVIII

II. 85. *nirgun âge sargun nâcai*

BEFORE the Unconditioned, the Conditioned dances: "Thou and I are one!" this trumpet proclaims. {p. 77}
The Guru comes, and bows down before the disciple:
This is the greatest of wonders.

సగుణం నర్తిస్తోంది నిర్గుణం ఎదుట

నీవూ నేను ఏకమని బాకా ఊదుతోంది

గురువు శిష్యునిముందు మోకరిల్లుతాడు

మహోన్నతాశ్చర్య మది

## XXIX

II. 87. *Kabîr kab se bhaye vairâgî*

GORAKHNATH asks Kabîr:
"Tell me, O Kabîr, when did your vocation begin? Where did your love have its rise?"
Kabîr answers:
"When He whose forms are manifold had not begun His play: when there was no Guru, and no disciple: when the world was not spread out: when the Supreme One was alone--
Then I became an ascetic; then, O Gorakh, my love was drawn to Brahma.
Brahma did not hold the crown on his head; the god Vishnu was not {p. 78} anointed as king; the power of Shiva was still unborn; when I was instructed in Yoga.

I became suddenly revealed in Benares, and Râmânanda illumined me;
I brought with me the thirst for the Infinite, and I have come for the meeting with Him.

In simplicity will I unite with the Simple One; my love will surge up.

O Gorakh, march thou with His music!"

కబీరుని అడిగాడు గోరఖ్ నాధుడు
"నీ ఈ ప్రవృత్తి ఎప్పుడు మొదలైంది?
నీ ప్రేమ ఎక్కడ ఉదయించింది?
చెప్పు కబీరూ!"
కబీరు బదులిస్తున్నాడు
"అనంత రూపుడై ఆతడు తన ఆట మొదలెట్టక ముందే
ఏ గురువూ, శిష్యుడూ లేక ముందే
భువనం విస్తరించక ముందే
పరమాత్మ ఏకంగా ఉన్నప్పుడే
ఓ గోరఖ్! నేను యోగిని
నా ఆరాధన పరబ్రహ్మం చెంతకు చేర్చింది"
" యోగంలో నా ప్రవేశంనాటికి
బ్రహ్మ కిరీటం ధరించనేలేదు
విష్ణువు రారాజుగా ప్రకటింపబడనేలేదు
శివశక్తి ఉద్భవించనూలేదు"
" అకస్మాత్తుగా కాశీలో గోచరమయ్యాను
రామానందులు నన్నుద్దీపించారు
అనంతునికై తీరని దప్పికతో
అతనితో కలయికకై వచ్చా
అతనితో యోగానికై
మానసం ఉప్పొంగుతోంది
అతని లయకు అనుగుణంగా
కవాతు చేయి, గోరఖ్!"

## XXX

II. 95. *yâ tarvar men ek pakherû*

ON this tree is a bird: it dances in the joy of life.

None knows where it is: and who knows what the burden of its music may be?

Where the branches throw a deep {p. 79} shade, there does it have its nest: and it comes in the evening and flies away in the morning, and says not a word of that which it means.

None tell me of this bird that sings within me.

It is neither coloured nor colourless: it has neither form nor outline:

It sits in the shadow of love.

It dwells within the Unattainable, the Infinite, and the Eternal; and no one marks when it comes and goes.

Kabîr says: "O brother Sadhu! deep is the mystery. Let wise men seek to know where rests that bird."

ఈ చెట్టు మీది పక్షి
జీవనసంతోషాన్ని నర్తిస్తోంది
అది ఎక్కడో
ఆ రాగాలాపన బరువులేమిటో ఎవరికి తెలుసు
కొమ్మలు చిక్కని నీడలు పరచిన చోట దాని గూడు
సాయంకాలానికి వచ్చి, ప్రాభాతంలో ఎగిరిపోతుంది
అర్ధవంతమైనదేదీ పలుకదు
నాకెవ్వరూ తెలుపలేదు
నాలో గానంచేసే పిట్టగురించి
దానికి రంగూ, రూపూ, రేఖా లేదు
ఆరాధనా ఛాయలో నిలుస్తుందది
శాశ్వత అనంతమే దాని నివాసం
రాక పోకల ఎరుక లేదెవ్వరికి
కబీరు అంటాడు
"ఓ సాధు సోదరా! మాయ లోతైనది
వివేకులే ఆ పక్షి విశ్రామ స్థానాన్ని సాధిస్తారు"

## XXXI

II. 100. *nis 'din sâlai ghâw*

A SORE pain troubles me day and night, and I cannot sleep;
I long for the meeting with my Beloved, and my father's house gives me pleasure no more. {p. 80}
The gates of the sky are opened, the temple is revealed:
I meet my husband, and leave at His feet the offering of my body and my mind.

తీవ్రమైన వేదన
బాధిస్తోంది రేయింబవళ్ళూ
నిదుర లేదు
ప్రియునితో సంగమానికి
ఆతుర పడుతున్నా
పుట్టిల్లు నన్నానంద పరచలేకుంది
ఆకాశం తలుపులు తెరుచుకున్నాయి
ఆలయం గోచరించింది
నా పతిని కలిశా
తనువూ మనసూ
అతని పాదాలచెంత అర్పణచేశా

## XXXII

II. 103. *nâco re mero man, matta hoy*

DANCE, my heart! dance to-day with joy.
The strains of love fill the days and the nights with music, and the world is listening to its melodies:
Mad with joy, life and death dance to the rhythm of this music. The hills and the sea and the earth dance. The world of man dances in laughter and tears.
Why put on the robe of the monk, and live aloof from the world in lonely pride?
Behold! my heart dances in the delight {p. 81} of a hundred arts; and the Creator is well pleased.

హృదయమా నర్తించు
ఆనందంగా నర్తించు ఈ రోజు
పగలూ రేయీ ప్రేమాగానంలో నిండుతోన్నాయి
భువి ఆ మాధుర్యాలను వింటోంది
జనన మరణాలు, ఆనందపు ఉన్మాదంలో
గాన లయలో నర్తిస్తున్నాయి
కొండలూ, సముద్రాలు, భూమీ నర్తిస్తున్నాయి
మానవ ప్రపంచం
నవ్వులూ కన్నీళ్ళలో నర్తిస్తోంది
కాషాయం ధరించి
ప్రపంచానికి దూరంగా ఒంటరితన మెందుకు
గమనించు
నా హృదయం శతాధిక కళలతో నర్తిస్తోంది
సృష్టి కర్త సంతసించాడు

## XXXIII

II. 105. *man mast huâ tab kyon bole*

WHERE is the need of words, when love has made drunken the heart?
I have wrapped the diamond in my cloak; why open it again and again?
When its load was light, the pan of the balance went up: now it is full, where is the need for weighing?
The swan has taken its flight to the lake beyond the mountains; why should it search for the pools and ditches any more?
Your Lord dwells within you: why need your outward eyes be opened?
Kabîr says: "Listen, my brother! my Lord, who ravishes my eyes, has united Himself with me."

ఆరాధనా మైకంలో మునిగిన హృదయానికి
మాటలతో పనేముంది?
వజ్రాన్ని అంగీలో చుట్టి ఉంచా
మాటి మాటికి తెరచి చూసే అవసరమేముంది?
తూకం తగ్గినప్పుడే త్రాసు పళ్ళెం పైకి లేస్తుంది
బరువు నిండినప్పుడిక తూకం ప్రశ్నేముంది?
పర్వతాల ఆవలి సరస్సులో విహరించే హంస
చెరువులు, నీటిగుంటలకై వెతుకులాడుతుందా?
అంతరంలో ప్రభువు వసిస్తుంటే
బాహ్యంలోకి చూసే అవసరమేమిటి?
కబీరు అంటాడు
"సోదరా! విను, నా కళ్ళను చెరిపిన ప్రభువు, నాతో ఏకమైనాడు"

## XXXIV

II. 110. *mohi tohi lâgî kaise chute*

HOW could the love between Thee and me sever?

As the leaf of the lotus abides on the water: so thou art my Lord, and I am Thy servant.

As the night-bird Chakor gazes all night at the moon: so Thou art my Lord and I am Thy servant.

From the beginning until the ending of time, there is love between Thee and me; and how shall such love be extinguished?

Kabîr says: "As the river enters into the ocean, so my heart touches Thee."

మన బంధం ఎలా వీడుతుంది!
నీటిపై ఆధారపడిన కలువరేకుల్లా
నీవు నా ప్రభువువు, నేను నీ సేవకుణ్ణి
రేయంతా చంద్రునికై చకోరం వేచియున్నట్టుగా
నీవు నా ప్రభువువు, నేను నీ సేవకుణ్ణి
కాలగమనాది నుండి, అంతం దాకా
నీకూ నాకూ మధ్య నున్నది ప్రేమ
అటువంటి ప్రేమకు ముగింపెక్కడిది!
కబీరు అంటాడు
"కడలిని చేరే నదిలా నా హృదయం నిన్ను స్పృశిస్తోంది"

(కొనసాగింపు వచ్చే సంచికలో)

COMMENTS